


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

బుధవారం18 డిసెంబరు 2024

## ప్రతిభావంతులైన క్రీడాకారులకు నెలవు

# మెదక్ జిల్లా ...




ప్రతిభకు పరీక్ష గా భావించాలి ఎస్పీ ఉదయ్ కుమార్ ● సీఎం కప్ క్రీడాజ్యోతిని ప్రారంభించిన కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ ● రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికే సీఎం కప్



● మెదక్ జిల్లా పేరును క్రీడలలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలి కలెక్టర్

● ఓటమి గెలుపుకు నాంది క్రీడాకారులు నిరుత్సాహాన్ని పక్కనపెట్టి క్రీడలలో పాల్గొనటం

మిగతా 8లో

## డ్రైవింగ్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

: వల్లూరు క్రాంతి,సంగారెడ్డి జిల్లా కలెక్టర్

-ఎస్బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా మహిళలకు డ్రైవింగ్ శిక్షణ ప్రారంభించిన కలెక్టర్




మిగతా 5లో

## దివ్యంగులకు సమాన హక్కులు కల్పించడానికి ప్రభుత్వం కృషి

: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి





● వికలాంగత్వం అనేది శరీరానికే కానీ మనసుకు కాదు : నిర్మల జగ్గారెడ్డి, టీజీ ఐఐడిసీ చైర్మన్

● దివ్యంగుల హక్కుల పై అవగాహన కోసమే అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం

● ఉన్నత స్థాయికి ఎదిగిన దివ్యంగులను ఆదర్శంగా తీసుకోవాలి

● ప్రభుత్వం దివ్యంగుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను చేపట్టింది

● ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని దివ్యంగులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

మిగతా 4లో

## చేర్యాల రెవెన్యూ డివిజన్ వెంటనే ఏర్పాటు చేయాలి..

-అసెంబ్లీలో లేవనేత్తిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా



మిగతా 5లో

సూర్య
www.suryaa.com

బుధవారం
18 డిసెంబరు 2024

# సర్పంచుల పెండింగ్ బిల్లులు 2019 నుండి బకాయి పెట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వం

**- సర్పంచుల ఆత్మహత్యలకు అప్పులకు - మాజీ మంత్రి హరీష్ రావు కొత్త ప్రభాకర్ రెడ్డిల బిఆర్ఎస్ ప్రభుత్వమే - దొంగే దొంగ అన్నట్టు ఉన్నది హరీష్ రావు కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యవహారం - హరీష్ రావు కొత్త ప్రభాకర్ రెడ్డి గురుకుల హాస్టల్ గురించి మాట్లాడటం సిగ్గుచేటు - ప్రజా యుద్ధనౌక గద్దర్ కు అపాయింట్మెంట్ ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వం -వారికి మాట్లాడే నైతిక హక్కు హరీష్ రావు లేదు - పది సంవత్సరాలు ఎంపీగా ఉండి దుబ్బాక అభివృద్ధి ఆలోచించని వ్యక్తి కొత్త ప్రభాకర్ రెడ్డి...**

***: దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్***



దుబ్బాక అర్బి/అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2019 సంవత్సరం నుండి సర్పంచులకు బిల్లులు ఇవ్వక సర్పంచులను అప్పుల పాలు చేసి ఆత్మహత్యలు చేసుకునేలా చేసింది హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి. బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం బకాయి పెట్టిన సర్పంచుల పెండింగ్ బిల్లులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొన్నింటిని విడుదల చేసిందని, మరికొన్నింటినీ విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. గురుకుల హాస్టల్లో అనేక సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, హరీష్ రావు మాట్లాడడం సిగ్గుచేటని తెలిపారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి అధికారం కోల్పోయి సంవత్సరం కాగానే వారికి గురుకులాలలో ఉన్న సమస్యలను కనబడుతున్నాయి అంటే పది సంవత్సరాలలో గురుకుల హాస్టల్ కు పాఠశాలలకు ఏమి చేసింది లేదని వారే ఒప్పుకున్నట్టు అయిందని తెలిపారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ కు తెలంగాణ ఉద్యమం కోసం తన యొక్క పాట తోటి ఆట తోటి తెలంగాణ ప్రజలను యువకులను చైతన్య పరిచిన గద్దర్ కు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అపాయింట్మెంట్ కోసం అప్పుడున్న ప్రజాభవన్ దగ్గర గంటల తరబడి ఎండలో నిరీక్షణ చేసి వెనుతిరిగితే మీరు మంత్రిగా ఉండి గద్దర్ కు అపాయింట్మెంట్ ఇప్పించలేని హరీష్ రావు. తెలంగాణకు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ కోసం కష్టపడ్డ కవులును కళాకారులను గుర్తిస్తుందని తెలిపారు. 10 సంవత్సరాలు మెదక్ ఎంపీగా ఉండి కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక అభివృద్ధిని గాలికి వదిలేసి ఎంపీ నిధులన్నీ సిద్దిపేట గజ్వేల్ కి తరలించి దుబ్బాకకు అన్యాయం చేసి ఈ రోజు దుబ్బాక రోడ్ల గురించి మాట్లాడడం సిగ్గుచేటని తెలిపారు. దుబ్బాక అభివృద్ధికి మీరు చేసింది ఏమీ లేదని తెలిపారు. మీరు అధికారంలో ఉండగా విద్య వ్యవస్థను. సర్పంచ్ పెండింగ్ బిల్లుల విషయం తెలంగాణ యుద్ధనౌక గద్దర్ ను ఎందుకు పట్టించుకోలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారం పోగానే ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య. ప్రజలు ఎప్పుడూ అమాయకులు కారని హరీష్ రావు ప్రభాకర్ రెడ్డిలు గమనించాలని తెలిపారు. దొంగే దొంగ అన్నట్లు ఉన్నది కొత్త ప్రభాకర్ రెడ్డి హరీష్ రావు వ్యవహారం మని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి ఎల్లన్న గారి మధుసూదన్ రెడ్డి ఎమ్మా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవం అన్నదానంలో పాల్గొన్న భక్తులు

## హాజరైన మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి





రామాయంపేట మేజర్ న్యూస్: రామాయంపేట పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.. ఈనెల 16 వ తేదీ నుండి ప్రారంభమైన ఉత్సవాలు 18వ తేదీ బుధవారం వరకు కొనసాగుతాయి.. అయితే మంగళవారం నాడు దేవాలయంలో మండల దేవతారాధనలు, ఎదుర్కొల్లు, శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి తిరు కళ్యాణ మహోత్సవం, తీర్థ ప్రసాదం, అలాగే మధ్యాహ్నం వందలాది మందికి అన్న ప్రసాదం నిర్వహించారు. సాయంత్రం యాగశాలలో నిత్య అవనాలు, స్థాపితారాధన, నిత్య పూర్ణాహుతి, దేవతల ఊరేగింపు జరిగింది.. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు,రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజా గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు దేమే యాదగిరి ,సుందర్ సింగ్, మండల వ్యవసాయ శాఖ అధికారి రాజ్ నారాయణ, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు రాష్ట అది కరాప్రతినిధి పల్లె రామచందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ , రావి పల్లి అమరసేనా రెడ్డి, చింతల స్వామి, ఎనిషెట్టి అశోక్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు కాగా 18వ తేదీన మహా పూర్ణాహుతి, దివ్య అలంకరణ, మహా ఆశీర్వచనం, బ్రాహ్మణులకు సన్మానం, ఉత్సవ పరి సమాప్తి జరుగుతుందని హనుమాన్ గురూ స్వామి బక్కన్న గారి లాలా గౌడ్ తెలిపారు.. ప్రతిరోజు హనుమాన్ సేవ సమితి భక్త బృందం చేస్తున్న భజనలు ఆకట్టుకుంటున్నాయి.

# కురుమ సంఘం రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు పక్కకు తప్పుకోవాలి

**- రామచంద్రాపురం కురుమ సంఘం మాజీ అధ్యక్షులు కరికే సత్యనారాయణ**
**- రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య**



రామచంద్రాపురం: మేజర్ న్యూస్ద: కురుమ కులస్తులను అడ్డుపెట్టుకొని కొంతమంది పదవులు తెచ్చుకుంటున్నారని అలాంటివారు వెంటనే వారి పదవుల నుంచి తప్పుకోవాలని రామచంద్రాపురం కురుమ సంఘం అధ్యక్షులు కరికే సత్యనారాయణ, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం రామచంద్రాపురం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎగ్గెం మల్లేష్, జిల్లా అధ్యక్షులు బూరుగడ్డ నగేష్ తమ కులస్తులను అడ్డం పెట్టుకొని పదవులు పొందుతున్నారు, తప్ప తమ కులస్తుల అభివృద్ధికి ఇలాంటి కృషి చేయడం లేదని ఆరోపించారు. కేవలం పదవుల కోసమే తమను వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారు రాజకీయ లబ్ధి పొందుతూ కులస్తుల కోసం ఏం చేశారో ప్రజలకు చెప్పాలని తెలిపారు. మెజార్టీ కురుమ సభ్యుల ఆమోదం లేకుండా ఎన్నో ఏళ్లుగా తామే అధ్యక్షులమని చెప్పుకుంటున్నారని, అది సరైనది కాదని తెలిపారు. ఇప్పటికైనా వారు వారి పదవులకు రాజీనామా చేసి పక్కకు జరగాలని సూచించారు. అదేవిధంగా గత 40 సంవత్సరాల క్రితమే తాము కురుమ సంఘాన్ని ఏర్పాటు చేసి భవనాన్ని కూడా నిర్మించడం జరిగిందని తెలిపారు. కురుమ సంఘం అడ్డుపెట్టుకొని కార్పొరేటర్ గా గెలిచినవారు కనీసం కురుమ సంఘం భవనాన్ని కూడా నిర్మించలేదని విమర్శించారు. హైదరాబాదులో కురుమ సంఘం భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని, ఆ కార్యక్రమానికి ఎవరికి సమాచారం ఇవ్వకుండా కేవలం వారు మాత్రమే వెళ్లడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా తమ సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. తమ సంఘంలో సైతం ఎందరో విద్యావంతులు ఉన్నారని వారికి అవకాశం ఇవ్వాల్సిన బాధ్యత అందరిపైన ఉందని తెలిపారు. అలాంటి వారికి పదవులు ఇస్తే సంఘం ఎంతో బాగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహ, రాజు, వెంకటేష్, శ్రీను, కృష్ణ కాంత్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్లో వివరాలు సక్రమంగా నమోదు చేయాలి



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : అంగన్వాడీ కేంద్రాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో సక్రమంగా నమోదు చేయాలని సీడీపీఓ పద్మలత అన్నారు. మంగళవారం స్థానిక ఎల్లమ్మ ఆలయంలో పెద్దశంకరంపేట, రేగోడ్, అల్లాదుర్గం, టేక్మాల్ మండలాల అంగన్వాడీ టీచర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో లోపాలు లేకుండా పనిచేయాలని సూచించారు. ఎన్హెచ్ఎస్, పోషణ్ట్రాకర్, టీహెచ్ఆర్ యాప్లలో పిల్లల వివరాలు, వారి తల్లిదండ్రుల వివరాలను, ఫోటోలతో సహా అప్లోడ్ చేయాలని పేర్కొన్నారు. చిన్నారులకు బాలామృతం, గుడ్డు క్రమం తప్పకుండా అందించి వారి శారీరక ఎదుగుదలకు తోడ్పాటునందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆయా మండలాల ఐసీడీఓస్ సూపర్వైజర్లు, అంగన్వా టీచర్లు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే



నంగునూర్ మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మంగళవారం మండల కేంద్రమైన న%శీ%గునూరు లో చేపట్టారు. ఇందిరమ్మ కమిటీ మెంబర్ల ఆధ్వర్యంలో సర్వే కొనసాగింది, ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాధులా పవన్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు అయన అన్నారు, కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి. చంద్రకళ, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు తుపాకుల లావణ్య,దాసరి కిషన్, గ్రామపంచాయతీ కారోబార్ అశోక్, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి నర్సరీలను సందర్శించిన వ్యవసాయ అధికారి



రామాయంపేట మేజర్ న్యూస్ : .నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో మంగళవారం వ్యవసాయ అధికారి మద్దూరి సోమలింగారెడ్డి, వరి నర్సరీలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సరీలో అక్కడక్కడ అగ్గి తెగులు లక్షణాలను గమనించడం జరిగిందన్నారు. అదేవిధంగా రెండు మూడు రోజుల నుంచి చలి తీవ్రత బాగా ఉండటం వలన వరి నర్సరీలలో ఆకు కొన భాగాలు ఎర్రబారడం జరుగుతుంది. కావున రైతు సోదరులు నర్సరీలో ఉదయాన్నే నీరు తీసివేసి వెచ్చటి బోరు వీటిని వదలాలని సూచించారు. అదేవిధంగా రైతులు అగ్గి తెగులు మచ్చలను గమనించినట్లయితే ట్రై సైక్లోజోల్ అనే మందులు 0. 6 గ్రామ్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని. నర్సరీలో చలి తీవ్రత వలన సూక్ష్మధాతు లోపాలు వస్తాయి కావున ఫార్ములా-4 పౌడర్ ను 2.5గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి రాజు, రైతులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు మాల మహానాడు సంఘం అధ్వర్యంలో

## సీఐ కి వినతి పత్రం అందజేసిన మాల మహానాడు సంఘం అధ్యక్షుడు ర్యాకం శ్రీ రాములు



దుబ్బాక అర్బ/అక్బర్ పేట మేజర్ న్యూస్: దుబ్బాక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కు మంగళవారం జాతీయ మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర పొలిట్ బ్యూరో చేర్మెన్ ర్యాకం శ్రీరాములు వినతి పత్రం అందజేశారు. ఈ ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవే మెదక్ ఎలుకతుర్తి రోడ్డు వెడల్పు లో భాగంగా అంబేద్కర్ విగ్రహాన్ని పక్కన పెట్టిన దానికి నష్టపరిహారం ఇప్పించుటకు అక్బర్పేట భూంపల్లి. చిట్టాపూర్. గ్రామలలో మెదక్ రోడ్డులో మా యొక్క సంఘం తరఫున 2014సంవత్సరంలో దాదాపు రూపాయలు 5.ఐదు లక్షల వ్యయంతో అప్పటి శాసనసభ్యులు సోలిపేట రామలింగారెడ్డి. సహకారంతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రస్తుతం నేషనల్ హైవే మెదక్ ఎల్కతుర్తి రోడ్డు వెడల్పులో భాగంగా ఈ అంబేద్కర్ విగ్రహాన్ని ఉన్న స్థలం నుండి తేదీ 3 ౹3- 2023న తొలగించి పక్కన పెట్టినారు. రోడ్డు పనులు అయిపోయిన తర్వాత విగ్రహాలను ఏర్పాటు చేస్తామని నేషనల్ హైవే అథారిటీ. డి. ఈ. సెల్ అన్నయ్య. 7981725010 రాయపాటి యోహన్ సెల్ 6204368735.వారు హామీ ఇచ్చినారు. రోడ్డు పనులు పూర్తి అయినా కూడా ఇంతవరకు విగ్రహాలను ఏర్పాటు చేయలేదు. ఆఫీసులో అడిగితే ఎస్టిమేట్ పంపించాము చేస్తాము అంటూ నిర్లక్ష్యం చేస్తున్నారు. అడిగితే మేము ఏర్పాటు చేయము మీరు ఎస్టిమేట్ చేయించండి డబ్బులు ఇస్తామని తెలుపుతున్నారు. చిట్టాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయుటకు ఎస్టిమేట్ అంచనా ఆరు లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతున్నాయి 6లక్షలు రూపాయలు మంజూరు చేయించగరని మా యొక్క మనవి చేసుకుంటున్నామన్నరు.. ఈ కార్యక్రమం లో మాల సంఘ%శీ% గౌరవ అధ్యక్షులు రామస్వామి కోశాధికారి సి హెచ్ జీవన్ ర్యాకం దాసు కామాటం రవీందర్ కమాటం స్వామి ర్యాకం శ్రీనివాస్ కమాటం కనకయ్య తదితరులు పాలొగొన్నారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లులు బకాయి పెట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వం

అక్బర్ పేట/ భూంపల్లి, మేజర్ న్యూస్: దొంగే దొంగ అన్నట్టు ఉన్నదనీ దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామి గౌడ్ మంగళ వారం రోజున మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యవహారం సిగ్గు చేటుగా ఉందన్నారు. హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి గురుకుల హాస్టల్ గురించి మాట్లాడటంపై మండిపడ్డారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ కి అపాయింట్మెంట్ ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వం వారి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. పది సంవత్సరాలు ఎంపీగా ఉండి దుబ్బాక అభివృద్ధి ఆలోచించని వ్యక్తి కొత్త ప్రభాకర్ రెడ్డికి మాట్లాడే హక్కు లేదన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2019 సంవత్సరం నుండి సర్పంచులకు బిల్లులు ఇవ్వక సర్పంచులను అప్పుల పాలు చేసి ఆత్మహత్యలు చేసుకునేలా చేసింది హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం బకాయి పెట్టిన సర్పంచుల పెండింగ్ బిల్లులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొన్నింటిని విడుదల చేసిందని, మరికొన్నింటినీ విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. గురుకుల హాస్టల్లో అనేక సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, హరీష్ రావు మాట్లాడడం సిగ్గుచేటని తెలిపారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి అధికారం కోల్పోయి సంవత్సరం కాగానే వారికి గురుకులాలలో ఉన్న సమస్యలను కనబడుతున్నాయా అంటూ ఎద్దేవా చేశారు . పది సంవత్సరాలలో గురుకుల హాస్టల్ కు మరియు పాఠశాలలకు ఏమి చేసింది లేదని వారే ఒప్పుకున్నట్టు అయిందని తెలిపారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ తెలంగాణ ఉద్యమం కోసం తన యొక్క పాట తోటి, ఆట తోటి తెలంగాణ ప్రజలను, యువకులను చైతన్య పరిచిన గద్దర్ కి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అపాయింట్మెంట్ కోసం అప్పుడున్న ప్రజాభవన్ దగ్గర గంటల తరబడి ఎండలు నిరీక్షణ చేసి వెనుతిరిగితే మంత్రిగా ఉండి గద్దర్ కి అపాయింట్మెంట్ ఇప్పించలేని హరీష్ రావు తెలంగాణకు ప్రజలకు సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ కోసం కష్టపడ్డ కవులును, కళాకారులను గుర్తిస్తుందని తెలిపారు. 10 సంవత్సరాలు మెదక్ ఎంపీగా ఉండి కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక అభివృద్ధిని గాలికి వదిలేసి ఎంపీ నిధులన్నీ సిద్దిపేట, గజ్వేల్ కి తరలించి దుబ్బాకకు అన్యాయం చేసి దుబ్బాక రోడ్ల గురించి మాట్లాడడం సిగ్గుచేటని తెలిపారు. దుబ్బాక అభివృద్ధికి చేసింది ఏమీ లేదని తెలిపారు. అధికారంలో ఉండగా విద్య వ్యవస్థను గాని, సర్పంచ్ పెండింగ్ బిల్లుల విషయం గాని మరియు తెలంగాణ యుద్ధనౌక గద్దర్ ని గాని ఎందుకు పట్టించుకోలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.అధికారం పోగానే ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య అని కానీ ప్రజలు ఎప్పుడూ అమాయకులు కారు అని హరీష్ రావు, ప్రభాకర్ రెడ్డి గమనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, ఎల్లన్న గారి మధుసూదన్ రెడ్డి, ఎమ్మా ఆంజనేయులు పాల్గొన్నారు.



# లగ చర్ల రైతులపై అరెస్టు చేయడం హేయమైన చర్య.. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

రామాయంపేట మేజర్ న్యూస్: లగ చర్ల రైతులపై అరెస్టు చేయడం హేయమైన చర్య బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి. అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...లగ చర్ల లో దళిత గిరిజన రైతులకు మాకు ఫార్మాసిటీ వద్దు మా భూములను మేము ఇవ్వమని చెప్పినందుకు రైతులను అరెస్టు చేసి 35 రోజులు జైల్లో పెట్టడం దారుణమన్నారు. రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తూ నానా హింసలకు గురి చేయడం తో ముగ్గురు రైతులకు అనారోగ్యానికి గురికాగా మరో రైతు హీర్య నాయక్ కు గుండెపోటు రావడం ఆ రైతుకు బేడీలు వేసి హాస్పిటల్ కి తీసుకువచ్చి వైద్య పరీక్ష నిర్వహించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. ఫార్మాసిటీ వద్దు మా భూములకు మాకు కావాలని అన్న పాపానికి సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం అయినటువంటి కొడంగల్ లో ఇలాంటి చర్యలకు పూనుకోవడం హేయమైన చర్య భావిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నామన్నారు. ముమ్మాటికి రైతుల వ్యతిరేక ప్రభుత్వం కాంగ్రెస్ అని.. లగ చర్ల విషయంలో అసెంబ్లీలో ప్రస్తావిస్తుండగా స్పీకర్ టైం ఇవ్వకపోవడం దారుణమన్నారు. అన్ని విధాల రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని.. రైతులకు రైతుబంధు రైతులకు సరిగా రుణమాఫీ చేయక పోవడం, పెట్టుబడి సాయం కింద ఇప్పటి వరకు రైతులకు సాయం అందించకపోవడం ప్రతి విషయంలో రైతులను మోసం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీకి ముందుకు పోతుందన్నారు. లగ చర్ల రైతులకు న్యాయం చేసేంతవరకు బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని మాజీ మంత్రివర్యులు కేటీఆర్, హరీష్ రావు, చెప్పడం జరిగిందని. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని.. దీనిని రాష్ట్ర ప్రజలు కూడా గమనిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిపక్షంలో ప్రజలే సరైన గుణపాఠం చెప్తారన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వారి కుటుంబాలకు దృష్టిలో ఉంచుకొని బేషరతుగా వారిపై పెట్టిన కేసులు కొట్టివేసి వారిని విడుదల చేయాలన్నారు. లగ చర్ల రైతులకు న్యాయం చేసేంతవరకు బిఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాటం కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులు అప్రజా స్వామీకం



మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూర్ ఉమ్మడి మండలంలోని గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం అని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బాగిర్తి వేణు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని హైదరాబాద్ లోని ఇంద్ర పార్క్ వద్ద శాంతియుతంగా తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా గ్రామపంచాయతీ కార్మికులను మద్దూర్ పోలీసులు మంగళవారం ఉదయం ముందస్తుగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధచడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి కనీస వేతనాలు ఇవ్వాలని, అర్హులైన కారోబార్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, ప్రతినెల 1వ తేదీన జీతాలు అందించాలని పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పంచాయతీ కార్మికులు ఏకమై దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ అరెస్ట్ అయిన వారిలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం దూల్మిట్ట మండల ఉపాధ్యక్షుడు కొండూరు రాజకుమార్, గ్రామపంచాయతీ కార్మికులు ముక్క రాజు, రమేష్, అమ్ముల కిషన్, సుద్దాల రేణుక, సుందరగిరి లక్ష్మి, తదితరులు ఉన్నారు.

# బీరప్ప బస్తిలో సిసి,యు జి డి పనులకు

## చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి శంకుస్థాపనలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు బీరప్ప బస్తిలో మున్సిపల్ సాధారణ నిధులతో చేపడుతున్న సిసి ,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు చైర్పర్సన్ రోజా బాల్ రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం 8వ వార్డులో పర్యటించి నిర్మాణంలో ఉన్న సిసి రోడ్డు పనులను పరిశీలించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అన్ని విధాల కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా స్థానికులు ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నరసింహారాజు, ఏఏ కిష్టయ్య, సిబ్బంది ప్రశాంత్ , మాజీ వార్డు సభ్యురాలు శారద , స్థానికులు శ్రీనివాస్ రాజు, రమేష్ కాలనీ మహిళలు , తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి పంటల సాగు పై రైతులకు అవగాహన



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : రైతులకు యాసంగి పంటల సాగుపై రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వన్య సంరక్షణ నిపుణులు డాక్టర్ మాలతి గోపీలు రైతులకు అవగాహన కల్పించారు.. మంగళవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని శివయ్య పల్లి రైతు వేదుకలు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో యాసంగి పంటల సాగులో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారు పలు సూచనలు సలహాలు చేశారు.. స్థానిక వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ రైతులు పండించే పంటలలో అధిక దిగుబడులు సాధించాలని సేంద్రియ ఎరువులను వినియోగించాలని రైతులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి వ్యవసాయ అధికారి కృష్ణ ఏఈవోలు మమత వినీత్ అఖిల్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు..

# దివ్యంగుల కు సమాన హక్కులు కల్పించడానికి ప్రభుత్వం కృషి

## : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

- వికలాంగత్వం అనేది శరీరానికే కానీ మనసుకు కాదు : నిర్మల జగ్గారెడ్డి, టీజీ ఐఐడిసీ చైర్మన్
- దివ్యంగుల హక్కుల పై అవగాహన కోసమే అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం
- ఉన్నత స్థాయికి ఎదిగిన దివ్యంగులను ఆదర్శంగా తీసుకోవాలి
- ప్రభుత్వం దివ్యంగుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను చేపట్టింది
- ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని దివ్యంగులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి



సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి : దివ్యంగులకు మిగిలిన వారితో సమానంగా అవకాశాలు కల్పించడం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టిజిఐఐడిసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ దివ్యంగులు తమకున్న అంగవైకల్యంతో కుంగిపోవద్దన్నారు. ఎంతోమంది దివ్యగులు తమ అంగవైకల్యాన్ని జయించి ఉన్నత స్థాయికి ఎదిగారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. 2014లో సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్లో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకు సాధించిన ఇరాసింఘాల్ ( %×తీఋ ంఱఅస్త్రఘ్మిశ్రీ. ×ూూా%) ను ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తన బ్యాచ్ కు చెందిన అజయ్ ఆరోరా 100 శాతం అందత్వంతో పంజాబ్ కేడర్ లో ఐఏఎస్ సాధించినట్లు కలెక్టర్ తెలిపారు. అతను ప్రస్తుతం పంజాబ్లో క్యాడర్ ఐఏఎస్ గా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎంతోమంది ఫారిన్ సర్వీస్ లో కూడా తమ బ్యాచ్ లో దివ్యంగులు ఎంపికైనట్లు తెలిపారు. అలాంటివారిని ఆదర్శంగా తీసుకొని దివ్యంగులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో తమ ఇంటి వద్దకు వచ్చే అధికారులకు దివ్యంగులు సదరం క్యాంపులో ఇచ్చిన ధ్రువపత్రాన్ని నమోదు చేయించుకోవాలని అలాంటి వారికి ఇండ్ల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా టీజీఐఐడిసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ... వికలాంగత్వం అనేది మనసుకే గాని శరీరానికి కాదన్నారు. దివ్యంగులకు దేవుడు ఇచ్చిన అంగవైకల్యానికి చూసి బాధపడొద్దని ,అంగవైకల్యాన్ని జయించి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలో ప్రవేశం పొంది వివిధ రంగాలలో నైపుణ్యం సాధించి దివ్యంగులు ముందుకెళ్లాలని నిర్మల జగ్గారెడ్డి సూచించారు. ఉద్యోగాల మంజూరిలో దివ్యంగులకు తగిన ప్రాధాన్యత ఇచ్చేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. దివ్యంగులకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారం కోసం కృషి




చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జ్ రమేష్ మాట్లాడుతూ ... అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలోకి దివ్యగులు సులువుగా వచ్చి వెళ్లడానికి వీలుగా రాంపులు ఏర్పాటు చేయాలని దివ్యగులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. దివ్యంగులకు ఉచిత న్యాయ సేవలకు టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చేయవచ్చని తెలిపారు . అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి దివ్యాంగులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. దివ్యాంగులందరికీ చట్టపరంగా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి దిగాలని ఆయన సూచించారు . ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ చంద్రశేఖర్ (స్థానిక సంస్థలు),మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి, పిడి డిఆర్డిఓ జ్యోతి, సంబంధిత శాఖల అధికారులు , వివిధ దివ్యాంగు సంఘాల ప్రతినిధులు జుబేరా బేగం, ఎం విజయలక్ష్మి,, ఇస్మాయిల్, విఠల్, శ్రీనివాస్, రవికుమార్, రాంశెట్టి , తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మరిన్ని రాష్ట జాతీయస్థాయిలో రాణించాలి

- స్విమ్మింగ్ కు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు - స్విమ్మింగ్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అభినందించిన : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి: జిల్లాకు చెందిన అబ్దుర్ రెహమాన్, అలియా ఫాతిమా అబ్దుల్ నజీర్ ఈనెల 6,7వ తేదీన భూపాలపల్లి లో జరిగిన 9వ తెలంగాణ వింటర్ ఇంటర్ డిస్టిక్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ 2024 రాష్ట్ర స్థాయి పోటీల లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మంగళవారం తన ఛాంబర్ లో వారిని అభినందిస్తూ విద్యార్థులకు మరిన్ని రాష్ట్ర జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. సంగారెడ్డి జిల్లాలో స్విమ్మింగ్ పూల్ లో నెలకొల్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని విద్యార్థులకు కావలసిన మౌలిక సదు-పాయాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. టి ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ , జిల్లా చెందిన అబ్దుర్ రెహమాన్ , ఆలియా ఫాతిమా జాతీయస్థాయి ఎంపికైనందుకు టీఎన్జీవోస్ పక్షాన కృతజ్ఞతలు తెలుస్తున్నానని రానున్న రోజుల్లో విద్యార్థులు మరిన్ని రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరుకుంటున్నాను అన్నారు. విజయవాడలో జరిగే జాతీయస్థాయిలో పాల్గొనేందుకు వారికి కావాల్సిన ఆర్థిక తోడ్పాటు ఉ



ంటుందని ఆయన తెలియజేశారు. పిడి,స్విమ్మింగ్ కోచ్ శేషు కుమార్ సిమ్మర్స్ ను ప్రతిభావంతులుగా రానించడానికి చేస్తున్న కృషికి జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ కసిమ్ బేగ్ , ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ అమూల్య, టి ఎన్జీవోస్ అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్,వెంకటరెడ్డి, పిడి షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సొంత ఇంటి కలను నేరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలతో సర్వే జరగాలి

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



కొల్చారం మేజర్ న్యూస్: అర్హులైన నిరుపేదలకు ఇల్లు ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పషం చేశారు.మంగళవారం కొల్చారం మండలం పోతం శెట్టిపల్లి గ్రామంలో ఎంపీడీవో తో కలిసి క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీ లించేందుకు చేపట్టిన సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో నిరుపేదలకు సొంత ఇంటి కల సాకారం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంకల్పించిందని పేర్కొన్నారు ఇందులో భాగంగా మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి (3500) చొప్పున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పూనుకుందన్నారు. స్థలం కలిగి ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలని, సర్వే ప్రక్రియలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా, సర్వే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల అభివృద్ధి అధికారి కృష్ణవేణి , ఏపీవో మైపాల్ రెడ్డి, కార్యదర్శి,సంబంధిత సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు



రామాయంపేట మేజర్ న్యూస్. నిజాంపేట: మండల పరిధిలోని నందిగామ గ్రామంలో ఈనెల 9 న గ్రామంలోని 1-77 ఇంటిలో రేషన్ బియ్యం ఉన్నాయన్న సమాచారంతో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించగా ఇంటి యజమాని లేకపోవడంతో ఇంటిని సీజ్ చేయడం జరిగింది. మంగళవారం విజిలెన్స్ డిప్యూటీ తాహసిల్దార్ రాజేశ్వరి,ఎస్సై శ్రీనివాస్ రెడ్డి,ఆర్ఐలు ప్రీతి, ఇమాద్,ల ఆధ్వర్యంలో సీజ్ చేసినటువంటి ఇంటిలో తనిఖీలు నిర్వహించగా 15 ప్లాస్టిక్ బ్యాగ్ లో నూకలు లభించాయని అందులో 30 కేజీల మిక్సిడ్ రైస్ ఉన్నాయన్నారు. వీటిని సివిల్ సప్లై అధికారులకు పంపించడం జరుగుతుందని తదుపరి విచారణ నిమిత్తం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జయపాల్ రెడ్డి, తాహసిల్దార్ స్టాప్ సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మాలదారుల ఇరుముడి



కోహెడ:మేజర్ న్యూస్: కేంద్రంలోని సీతా రామ ఆలయంలో అయ్యప్పస్వామి మాలధారణ భక్తుల ఇరుముడి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గురుస్వామి శేషం నరసింహచారీ ఆధ్వర్యంలో గురుస్వామి వడ్డేపల్లి ప్రశాంత్,గదా స్వామి కట్టుకొజ్వల శ్రీకాంత్,కన్నె స్వామి ముల్కల హరీష్ స్వాములు ప్రత్యేక పూజలు చేసి ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు.అనంతరం 41రోజులు మండల దీక్ష పూర్తి చేసి అయ్యప్ప స్వాములు శబరిమలై కి తరలివెళ్లారు. ఈ కార్యక్రమం లో గురుస్వాములు ఖమ్మం రమేష్,కొండబాత్తిని సతీష్,అమ్ముల ఉపేందర్,గోగీకరి సతీష్,రవి,ప్రసాద్,నరేష్ స్వాములు తదితరులు ఉన్నారు.

# డ్రైవింగ్ శిక్షణ ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

## : వల్లూరు క్రాంతి,సంగారెడ్డి జిల్లా కలెక్టర్

### -ఎస్బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా మహిళలకు డ్రైవింగ్ శిక్షణ ప్రారంభించిన కలెక్టర్



సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి.....మహిళలు డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయం లో ఎస్బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు మోటర్ కార్ డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సంగారెడ్డి జిల్లా , హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉందని సంగారెడ్డి నుండి గచ్చిబౌలి, హైటెక్ సిటీ లాంటి ప్రాంతాలకు సుమారు 45 నిమిషాల్లో వెళ్లే అవకాశం ఉందన్నారు. హైదరాబాదు నుండి సంగారెడ్డికి ,సంగారెడ్డి నుండి



హైదరాబాద్ ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగులు , ఐటి ఉద్యోగులు రోజు రాకపోకలు సాగిస్తుంటారని వీరులో అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులున్నారని , వీరు ఎక్కువగా క్యాబ్లలో ప్రయాణిస్తుంటారని అలాంటి వారికోసం మహిళా క్యాబ్ డ్రైవర్లు ఉంటే భద్రతతో కూడిన ప్రయాణం కొనసాగిస్తున్నామన్న ధీమా తో ఉంటారని ,అలాంటి ఏర్పాట్లు చేయడం కోసం



మహిళలకు డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. శిక్షణలో నైపుణ్యం సాధించి ఉపాధి పొందాలని కలెక్టర్ సూచించారు. ఎస్బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా జిల్లాలో మహిళలకు కుట్టు శిక్షణ , ఎంబ్రాయిడింగ్, లాంటి ఎన్నో రకాల శిక్షణలు ఇస్తున్నప్పటికీ మొట్టమొదటిసారిగా కార్ డ్రైవింగ్ శిక్షణ ప్రారంభించాలని సూచించగానే వెంటనే డ్రైవర్లను ఏర్పాటుచేసి శిక్షణ కార్యక్రమ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. శిక్షణకు హాజరయ్యే మహిళలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు డి ఆర్ డి ఏ ద్వారా చేపట్టాలని పిడిని కలెక్టర్ ఆదేశించారు. మహిళలు శిక్షణలో నైపుణ్యం సాధించి తాము ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థానానికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. తద్వారా తమ కుటుంబాలు మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమం డిఆర్డిఓ జ్యోతి, ఎస్బిఐ గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ మంగా రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో మంగళవారం లక్ష్మక్కపల్లి ఆర్ విఎం హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య మెగా శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరంలో బిపి,థైరాయిడ్, షుగర్,తదితర వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందజేశామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సుమారు 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందజేశామన్నారు. హాస్పిటల్ లో వైద్యం చేయించుకునే వారికి ఉచిత వైద్యంతోపాటు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ వి ఎం హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ మంచినీళ్ల లక్ష్మణ్, గణేష్ రెడ్డి,పవన్, డాక్టర్లు లాస్య రెడ్డి,పవన్ కళ్యాణ్, హృతిక్ రాహుల్, స్టాఫ్ శృతి, నందిని, గ్రామ కార్యదర్శి కవిత,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను ఉల్లంఘించిన ప్రైవేట్ పాఠశాల సెయింట్ ఆన్స్ కు షోకాస్ నోటీసులు.. మండల విద్యాధికారి ఎన్ శంకర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో గల సెయింట్ ఆన్స్ పాఠశాల ప్రభుత్వానిబంధలకు విరుద్ధంగా శ్రీ చైతన్యా అనే బోర్డు పెట్టి విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు తప్పుదారి పట్టిస్తున్న పాఠశాల పై మండల విద్యాధికారి ఎన్.శంకర్ షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. అందుకే తల్లిదండ్రులు విద్యార్థులను అడ్మిషన్ చేసే ముందు పాఠశాల యొక్క వివరాలు తెలుసుకొని జాయిన్ చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శంకర్ మాట్లాడుతూ ఏ ప్రైవేట్ పాఠశాల అయిన ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు.

# చేర్యాల రెవెన్యూ డివిజన్ వెంటనే ఏర్పాటు చేయాలి..

### -అసెంబ్లీలో లేవనేత్తిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల టౌన్, చేర్యాల,, కొమురవెల్లి.ధూల్మిట్ట, మద్దూరు,మొత్తం ఐదు మండలాలు ఉన్నాయి..దీనికి సంబందించింది.ఎప్పుడో ఇది ఎప్పుడో నియోజకవర్గం ఈ చేర్యాల ప్రాంతమని, ఇంతకుముందు నియోజకవర్గంగా పాత తాలుకా కేంద్రంగా ఉంది.అదేవిధంగా ఈవాళ ఈ ఐదు మండలాలకు సంబంధించి ఒక్కొక్కరు ఒక్కో దగ్గరికి పోవాల్సి వస్తుంది.పోలీస్ పనులు ఉన్నట్లయితే హుస్నాబాద్ కి పోవాల్సి వస్తుంది. రెవెన్యూ పనులు ఉన్నట్లయితే సిద్దిపేట పోవాల్సి వస్తుంది.వ్యవసాయ పనులునట్లయితే గజ్వేల్ పోవాల్సి వస్తుంది. నియోజకవర్గ పనులైతే జనగామ పోవాల్సి వస్తుంది. కాబట్టి ఈ విధంగా అనేక పనులకు వివిధ రకాల పనులకు పోవాల్సి వస్తుంది.ఇది లాంగ్ పెండింగ్ సమస్యలు కాబట్టి ఇంతకు ముందు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు ఎంపీగా ఉన్నప్పుడు అక్కడ జేఏసీ ఉద్యమం జరిగితే వచ్చి ఖచ్చితంగా మేము చేపిస్తామని హామీ ఇచ్చారు.అదే విధంగా ఇవాళ కావడానికి అన్ని కూడా ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మితమైంది.కాబట్టి కొద్ది మంది స్టాఫ్ నచ్చినట్లయితే బాగుటుంది.గత నెలలోనే కోర్టుకు సంబంధించిన పర్మిషన్ వచ్చింది. కాబట్టి మా విన్నపం ఏంటంటే ఇవాళ ఇప్పటికే మీరు రెవెన్యూ శాఖ మాత్యులు కూడా మేం ఇచ్చిన లెటర్ ను ఇమ్మీడియేట్ గా ఫీజుబిలిటీ కోసం పంపించారు. వారు ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఇన్చార్జ్ ఉన్నారు.మంత్రి శ్రీను అన్న ని రిక్వెస్ట్ చేస్తున్నా..అవసరం ఉన్నది..ప్రజలు కోరుతున్నారు.దయచేసి మీరు ఏది అయి-ంతే ఫీజు బిలిటీ కోసం పంపించారో.కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు ఆనాడు ఎంపీ గా వారు హామీ ఇచ్చారో.ఈ మధ్య సురేఖ గారు ఇస్తానని చెప్పి హామీ ఇచ్చారో దయచేసి మీరు కూడా వెంటనే రెవిన్యూ డివిజన్ హామీని వెంటనే అమోదించి ప్రకటించవల్సిందిగా తమరి ద్వారా ముఖ్యమంత్రి, మంత్రులను కోరుతున్నాను.అని ప్రసంగించారు.

# విద్యార్థులు పరీక్షలు రాసే విధానం తెలుసుకోవాలి మండల విద్యాధికారి రాథోడ్



రామచంద్రాపురం: మేజర్ న్యూస్: విద్యార్థులు సమయస్ఫూర్తితో పరీక్షలు రాసే విధానాన్ని తెలుసుకొని ఎక్కువ మార్కులు వచ్చే విధంగా కృషి చేయాలని మండల విద్యాధికారి రాథోడ్ తెలిపారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో గల కస్తూర్బా పాఠశాలలో మంగళవారం విద్యాధికారి రాథోడ్ పదవ తరగతి విద్యార్థులకు మెలకువలు నేర్పించారు. సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు సమ్మె చేస్తున్న కారణంగా ప్రతిరోజు కస్తూర్బా యుఆర్ ఎస్ పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు వారికి అందిస్తున్న ఆహారం, భోజనాలు పరిశీలిస్తున్నామని తెలిపారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయాలను విద్యాధికారి తిలకించి విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం చేశారు.

# పారదర్శకంగా సర్వే జరగాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్లి తెలిపారు.మెదక్ మున్సిపాలిటీ లోని దాయర వీధిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు.మంగళవారం ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్రస్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇళ్ల యాప్ వినియోగిస్తూ చేస్తున్న సర్వే ప్రక్రియ ను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించి మాట్లాడుతూ..ఇండ్లులేని నిరుపేదలకు నివాసం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని, దరఖాస్తుదారులు..సంబంధిత పత్రాలను ముందస్తుగా అందుబాటులో పెట్టుకొని సర్వే వేగవంతం అయ్యేందుకు సహకరించాలన్నారు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్లో లాగిన్ అయ్యి వివరాలను పక్కగా నమోదు చేయాలన్నారు.సర్వే కోసం భూమి యాజమాన్య పత్రం అత్యంత ముఖ్యమైనదని, సొంత ఇంటికి స్థలం ఉందా, ఉంటే దానికి సంబంధించిన దృవపత్రాలు, అవి లేని పక్షంలో ఇంటి పన్ను రసీదులు, తెల్ల రేషన్ కార్డ్ తదితర పత్రాలను పరిశీలించాలన్నారు.లబ్ధిదారుడితో పాటు ఇంటి పైకప్పు, స్థలానికి సంబందించిన చిత్రాలను యాప్ లో సక్రమంగా అప్లోడ్ చేయాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సర్వే జరిగే సమయంలో ప్రజలు అందు బాటులో ఉండే విధంగా షెడ్యూల్ గురించి ముందుగానే సమాచారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కలెక్టర్ వెంట తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

**- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన బిఆర్ఎస్ నాయకులు**



కోహెడ మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి మండల పార్టీ అధ్యక్షులు పెరుగు నరేందర్ రెడ్డి రైతులపైన పెట్టిన అక్రమ కేసులను తొలగించాలని డిమాండ్ చేశారు. లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా థర్డ్ డిగ్రీ ఉపయోగించి జైలులో పెట్టడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు కోహెడ మండలం కేంద్రంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలన్నారు. నిరంకుశ పాలనను నిరసిస్తూ ప్రజలంతా అన్నదాతలకు మద్దతు తెలుపాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అమానవీయ, అణచివేత ధోరణిని నిరసిస్తూ ప్రజలు రైతులకు మద్దతు తెలుపాలన్నారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి జైలులో నిర్బంధించిన రైతులను విడుదల చేసే వరకు పోరాటం చేయాలన్నారు. రైతు లేనిది రాజ్యం లేదన్నారు. రైతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మణ్ సీనియర్ నాయకులు ఆవుల మహేందర్ తిప్పారపు శ్రీకాంత్ తిప్పారపు నాగరాజు యూత్ అధ్యక్షులు జాలిగం శంకర్ సోషల్ మీడియా కన్వీనర్ వజ్జపల్లి శ్రీనివాస్ మంద రాజయ్య గవ్వ కిషన్ రెడ్డి బద్దం తిరుపతిరెడ్డి అబ్దుల్ రహీం వేల్పుల నారాయణ మాజీ ఎంపీటీసీ సభ్యులు బాబయ్య గ్రామ శాఖ అధ్యక్షులు పొలావేణి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండల వరిగుంతంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన వరిగుంతం బి ఆర్ ఎస్ నాయకులు లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారి పైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లో నిర్బంధించిన రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధివిధానాలకు నిరసనగా. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్. పి ఎ సి ఎస్ చైర్మన్ చిన్నారాపు ప్రభాక ర్.బి,ఆర్,ఎస్ , అధ్యక్షులు , బాంచ వీరేశం. అల్లాపురం రాజు. బూతిపురం శేఖర్ గౌడ్. ఎం డీ సాజిద్ ఖాన్. మాజీ సర్పంచ్ నీరుడి లక్ష్మయ్య. ఆది లక్ష్మయ్య లంబాడి చందర్. బ్యాగరీ ప్రేమయ్య. ఆకుల సత్తయ్య. తుడుం శ్రీనివాస్. అచ్చన్న పల్లి నర్సింలు. కమ్మరి పాండరీ... గ్రామ బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు. నీరుడీ బాలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం పరిశీలన

**-విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**
**-ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బంక చిరంజీవి యాదవ్**



చిన్నకోడూరు, మేజర్ న్యూస్: విద్యార్థులకు ఉన్నతమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బంక చిరంజీవి యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఎలా ఉందని విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బాల బాలికలను ఆకలి బాధ నుంచి దూరం చేయడం, పాఠశాలలో చేరే వారి సంఖ్యను పెంచడం, పిల్లల్లో సామాజిక సమ భావన పెంపొందించడం కోసం మధ్యాహ్నం భోజనం దోహదపడుతుందన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సంబంధించి వంటలను రోజువారీగా పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డికి విన్నవించామన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులు సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని ప్రధానోపాధ్యాయులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కోనేటి కరుణాకర్, మహేష్ ఉన్నారు.

# శిలాఫలకాలు ఏర్పాటు చేయొద్దు : మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

**ప్రెస్ మీట్ లో పాలకవర్గాన్ని హెచ్చరించిన కాంగ్రెస్ నాయకులు**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు,నాయకులు మంగళవారం బొల్లారంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ మేరకు మున్సిపల్ కౌన్సిలర్ రాష్ట్ర నాయకులు వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ... మిషన్ భగీరథ పనులు అసంపూర్తిగా ఉన్న శిలాఫలకాలు ఏర్పాటు చేయడం సరైన విధానం కాదని ఇతవు పలికారు. పాలకవర్గం ప్రజా సమస్యల పరిష్కారంలో కలిసి వస్తే స్వాగతిస్తామన్నారు. అలాకాకుండా మిషన్ భగీరథ పనులు పూర్తి కాకముందే హడావిడిగా శిలాఫలకల ఏర్పాటు చేస్తామంటే చూస్తూ ఊరుకోమన్నారు. మున్సిపాలిటీలోని బీసీ కాలనీ, లక్ష్మీ నగర్, జ్యోతి నగర్, బీరప్ప బస్తి, ఐడిఏ బస్తీలలో మిషన్ భగీరథ పనులు, అభివృద్ధి పనులు అసంపూర్తిగానే ఉన్నాయని ఈ కోణంలో శిలాఫలకాలు ఏర్పాటు చేస్తాం అనడం ఎంతవరకు సభాబు అని ప్రశ్నించారు. అనంతరం మున్సిపల్ శాఖ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ...ఎట్టి పరిస్థితుల్లో శిలాఫలకాలు ఏర్పాటు చేసేది లేదన్నారు. అలా కాకుండా శిలాఫలకాలు ఏర్పాటు చేస్తే ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్మిక నాయకులు ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు పి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...ప్రజా క్షేత్రంలో ప్రజల అభిమతానికి అనుకూలంగా పాలకులు ముందుకు వెళ్లాలని సూచించారు. అలా చేసినట్లయితే తమ సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. విరుద్ధంగా వెళితే ప్రజల తరఫున ఉద్యమిస్తామన్నారు గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ ప్రారంభించిన పనులు ఇంకా పూర్తి కాకపోవడం సిగ్గుచేటని అన్నారు మున్సిపల్ అధికారులు ఏ విధంగా పనిచేస్తున్నారో దీన్ని బట్టి అర్థమవుతుందన్నారు .కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాలమ్మ , గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి , కార్మిక నాయకులు పి.లక్ష్మారెడ్డి, వరప్రసాద్ రెడ్డి , కో ఆప్షన్ సభ్యుడు మునీర్ , మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు , మాజీ వార్డు సభ్యుడు టి.భాస్కర్ , నాయకులు బషీర్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి ఇమ్రాన్, లాఖాన్, సంపత్ రెడ్డి, రమణయ్య, చక్రపాణి, పాండు, రమేష్ రెడ్డి, ఆటో యూనియన్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులను
# ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు




పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చలో హైదరాబాద్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం పెద్ద శంకరంపేటలో పంచాయతీ కార్మికులను పేట ఎస్ఐ శంకర్ పోలీస్ సిబ్బంది ముందస్తుగా అరెస్టు చేశారు.. అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలించారు.. పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.. పంచాయతీ కార్మికుల సంఘం బాధ్యులు పల్లెబోయిన రాములు.. దాసు. సంగయ్య.. సిహెచ్ రాములు.. పంచాయతీ కార్మికులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు..

# మరోసారి ఘన వ్యర్థాల కాల్చివేత

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామికవాడలో తరచూ పరిశ్రమల ఘన వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో కాల్చివేయడం పరిపాటిగా మారింది. ఈ ఘటనలపై పి సి బి , మున్సిపల్ అధికారులు తనిఖీలు చేసిన తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపక్కల కాళీ బహిరంగ ప్రదేశాల్లో పరిశ్రమల ఘన వ్యర్థాలు పోగు చేసి కాల్చివేయడం స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. బాధ్యులైన పరిశ్రమలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## లగచర్ల రైతన్నల పైన నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి
# వారిని వెంటనే విడుదల చేయాలి



దుబ్బాక అర్సి/దుబ్బాక మేజర్ న్యూస్: మండల పరిధిలోని చీకోడు గ్రామంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు బాధితుల లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లో నిర్బంధించి రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ అమానవీయ అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నల పైన నమోదు అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కి గ్రామ తాజా మాజీ సర్పంచ్ తౌడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ కమిటి వినతి పత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని బిఆర్ఎస్ నాయకులు కొంగర ముత్తారెడ్డి సంఘం ప్రభాకర్ ఎండి ఇస్మాయిలు కొంగర కొండల్ రెడ్డి సంగోజి కుమార్ మెదునూరి ఎల్లం

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తూ వినతిపత్రం సమర్పిస్తున్న వంటేరు ప్రతాపరెడ్డి



గజ్వేల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో రైతన్నల పై జరుగుతున్న అరాచకాలను అణచివేతల నుండి ముఖ్యమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ నిర్బంధాల నుండి అరాచకాల నుండి వెంటనే లగచర్ల రైతన్నలను కాపాడాలని వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, వినతి పత్రాన్ని సమర్పిస్తూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి లగచర్ల రైతులపై... అక్రమ కేసులు దుర్మార్గం రైతులకు జరుగుతున్న అన్యాయం, అణచివేత సిగ్గుచేటు రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ ఎఫ్డీసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి లగచర్ల రైతులపై అక్రమ కేసులు దుర్మార్గమని, అయితే ప్రభుత్వం నమోదు చేసిన కేసులు వెంటనే ఉపసంహరించుకొని రైతులను జైలు నుండి విడుదల చేయాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం గజ్వేల్ లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారం కాపాడుకోవడమే లక్ష్యంగా రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ అన్ని వర్గాలకు ద్రోహం తలపెడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పేద దళిత, గిరిజన రైతులపై అణచివేత చర్యలకు పాల్పడుతూ అక్రమ కేసులు సిగ్గుచేటు కాగా, ప్రశ్నిస్తున్న గొంతుకలపై కేసులు నమోదు చేస్తూ జైలు పాలు చేయడానికి కాంగ్రెస్ సర్కార్ సిద్ధంగా ఉన్నట్లు ఎద్దేవా చేశారు. ఒకసారి ఫార్మా కంపెనీలను, మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ అని, తలా తోకా లేకుండా పేద రైతుల తరతరాలుగా అనుభవిస్తున్న భూములను లాక్కొని కార్పోరేట్లకు అప్పగించడం ఎంత మాత్రం తగదన్నారు, కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఏం చేస్తున్నాడు ఆయనకే అర్థం కాకుండా పోయిందని ఎదవ చేశారు, అయితే జీవనాధారం కోల్పోతున్న పేద దళిత గిరిజన రైతుల పొట్టగొట్టొద్దని హితవు పలికారు. గత పది నెలలుగా పేదలకు అన్యాయం చేసి అన్నదమ్ముల జేబులను నింపే ప్రయత్నంలో రేవంత్ రెడ్డి ఉన్నారని రేవంత్ రెడ్డి పైప్రతాప్ రెడ్డి మండిపడ్డారు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 420 హామీలను , ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని బిఆర్ఎస్ చేపడుతున్న ఆందోళనలతో సీఎం రేవంత్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నట్లు స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గాన్ని సొంత జాగీరులా వ్యవహరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తన సోదరులతో దాడులు, అకృత్యాలు, రైతులకు బేడీలు వేయడం, థర్డ్ డిగ్రీ ప్రయోగించడం వంటివి చేయిస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అనచివేత విధానాలు ఖండిస్తూ తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం కాంగ్రెస్ రేవంత్ రెడ్డి రాజ్యాంగాన్ని కాలరాస్తుందని మండిపడ్డారు, సీఎం రేవంత్ రెడ్డి ప్రొత్భలంతో నమోదవుతున్న పోలీసుల అక్రమ కేసుల నుండి రైతులు, పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, వైసీపీలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, ఎంపీపీలు పాండు గౌడ్, లతా రమేష్ గౌడ్, జెడ్పిటిసి ఏంబరి మంగమ్మ రామచంద్రం, పంగ మల్లేశం, పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, వెంకట్ రెడ్డి, పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, నూనె కుమార్ యాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, జిల్లా యూత్ అధ్యక్షుడు దేవ గణిక నాగరాజు, హజ్ కమిటీ మెంబర్ జాఫర్ ఖాన్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఖజా విరాసత్ అలి, కౌన్సిలర్లు కో ఆప్షన్ మెంబర్లు, బి ఆర్ ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులున్నారు.

# క్రీడలను ప్రారంభించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషనర్ బక్కీ వెంకటయ్య






సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో క్రీడాశాఖ ఆధ్వర్యంలో మంగళ వారం రోజున జిల్లా స్థాయి సిఎం కప్ 2024 క్రీడా పోటీలు మరియు రాష్టస్థాయి పోటీలకు సెలెక్షన్స్ ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు 17,18 మరియు 19 తేదీలలో 18 క్రీడాంశాలలో జరుగనున్నాయి. ఈ క్రీడల సందర్భంగా ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లాలోని అన్ని మండలాల నుండి వచ్చిన




క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం క్రీడాజ్యోతి వెలిగించి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీయడానికి సిఎం కప్ క్రీడాలను నిరహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కి ధన్యవాదములు తెలుపుతున్నానన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని అందించడంతో పాటు మానసిక చురుకుదనం కలుగజేస్తాయని మనసుకు ఆహ్లాదాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ క్రీడలను నిర్వహిస్తున్న నిర్వకులకు అభినందన తెలియజేసి క్రీడాకారులు గెలుపొటాములను పక్కనపెట్టి క్రీడాస్పూర్తితో పాల్గొనాలన్నారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని, ఆటలలో గెలుపు ఓటములు ముఖ్యం కాదు పాల్గొనడం ముఖ్యమని సిఎం కప్ క్రీడాలను సమర్తవంతంగా నిర్వహించేందుకు జిల్లా అధికాయంత్రాంగం సంభంధిత శాఖల సమన్వయమ-ంతో క్రీడాకారులకు అన్ని క్రీడా సౌకర్యాలతో పాటు భోజనం వసతి ఏర్పాటు చేయడం జరిగిందని క్రీడాకారులు క్రీడాస్పూర్తితో క్రీడలలో పాల్గొనాలన్నారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్యా మాట్లాడుతూ ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడలతో పాటు ఫుట్ బాల్, హ్యాండ్ బాల్, బాస్కెట్ బాల్, బ్యాడ్మెంటన్, అథ్లెటిక్స్, స్విమ్మింగ్, యోగ, భాక్సింగ్, సైక్లింగ్, జూడో, చెస్, కిక్ భాక్సింగ్, బేస్ బాల్, రేజ్లింగ్,




నెట్ బాల్, వుషో, బ్రిలియడ్స్ క్రీడాల సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతున్నాయని అన్నారు. జిల్లా స్థాయి క్రీడాలలో ఎంపికైన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు పంపడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ క్రీడాఅసోసియేషన్ల ప్రెసిడెంట్స్, సెక్రటరీలు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ కుంటలో నుంచి అక్రమంగా మట్టి తరలింపు




మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూరు మండలంలోని వంగపల్లి గ్రామ ఎల్లమ్మ కుంట నుంచి నాలుగు రోజులుగా రోడ్డు నిర్మాణ పనుల కోసం ఓ కాంట్రాక్టర్ అక్రమంగా మట్టి తరలిస్తున్నాడు. దీంతో మద్దూర్ ఇరిగేషన్ ఏఈ సతీష్, ఆర్ఐ రమేష్, ట్రైనీ ఎస్సై సౌజన్య, హెడ్ కానిస్టేబుల్ నాగిరెడ్డి తో పాటు పోలీస్ సిబ్బంది మంగళవారం సంఘటన స్థలానికి చేరుకొని అక్రమ మట్టి తరలింపును అడ్డుకున్నారు. మట్టి తీయుటకు ఉపయోగించే యంత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఏఈ సతీష్ మాట్లాడుతూ ఎల్లమ్మ కుంట నుంచి మట్టి తరలించేందుకు ఎలాంటి అనుమతులు లేవని అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకొని ఉన్నట్లు తెలిపారు. కాగా తమ గ్రామంలోని ఎల్లమ్మ కుంట నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తూ కాంట్రాక్టర్ సొమ్ము చేసుకుంటున్నాడని గ్రామ మాజీ ఎంపీటీసీ కూరెల్ల రాజు గౌడ్ విమర్శించారు. కుంటలో నుంచి మట్టి తరలించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వెంటనే మట్టి తవ్వకాలను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# దుబ్బాకలో ఘనంగా జాతీయ పెన్షనర్స్ దినోత్సవం

## ముఖ్య అతిధిగా హాజరైన దుబ్బాక ఎస్ టీ ఓ సుధాకర్



దుబ్బాక అర్బ/దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గం వ్యాప్తంగా దుబ్బాక కేంద్రంలో జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని దుబ్బాక విశ్రాంత ఉద్యోగుల భవనములో డి ఎస్.నకార,చిత్ర పటమునకు పూలమాలలు వేసి సమావేశము నిర్వహించారు. ఈ సమావేశములోసీనియర్ విశ్రాంత ఉద్యోగులు పి.శంకరయ్య బి.బుచ్చయ్య కె.సుందరయ్య యల్ సరోజ లను సన్మానించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అథితిగా దుబ్బాక యస్.టి.వో సుధాకర్ విచ్చేసి పెన్షనర్స్ నుసన్మానించారు.కార్యక్రమానికి విచ్చేసిన పెన్షనర్స్ కు భోజన వసతితో పాటు వారి వారి అనుభవాలను పాలుపంచుకునేటట్లు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో వి.వెంకటయ్య,జి.వెంకటయ్య, టి.ముత్యాలు,యస్.సిద్దిరాంరెడి,వి.రాజమౌళి రామచంద్రము పాండురంగయ్య,ఇతర విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో కౌన్సిలర్ నాగరాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా ఆభరణాల ఊరేగింపు



అందోల్ మేజర్ న్యూస్ : జోగిపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అందోల్ జోగిపేట మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు (నాని) ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వాములు ఆభరణాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజరాజేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపు ఘనంగా చేపట్టారు. క్లాక్ టవర్ నుంచి అయ్యప్ప స్వామి ఆలయం వరకు అయ్యప్ప స్వాములు పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ ముందుకు కదిలారు. కౌన్సిలర్ నాగరాజు క్లాక్ టవర్ వద్ద ఆభరణాలతో ముందుకు కదిలారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారుగా 500 మంది భోజనం చేశారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జోగిపేట తోపాటు చుట్టుపక్కల ప్రాంతాల అయ్యప్ప స్వాముల బంధువులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన క్రీడాకారులకు నెలవు మెదక్ జిల్లా

**● మెదక్ జిల్లా పేరును క్రీడలలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలి కలెక్టర్ ● ఓటమి గెలుపుకు నాంది క్రీడాకారులు నిరుత్సాహాన్ని పక్కనపెట్టి క్రీడలలో పాల్గొనటం ప్రతిభకు పరీక్ష గా భావించాలి ఎస్పీ ఉదయ్ కుమార్ ● సీఎం కప్ క్రీడాజ్యోతిని ప్రారంభించిన కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ ● రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికే సీఎం కప్**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...గ్రామీణ స్థాయి నుండి యువ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ పోటీలు నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.మంగళవారం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో సీఎం కప్ జిల్లాస్థాయి క్రీడా పోటీలు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ ఉదయకుమార్, జిల్లా క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, డీఎఫ్ఓ జోజి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు తో కలిసి జిల్లా కలెక్టర్ క్రీడోత్సవాలకు సంబంధించిన క్రీడాజ్యోతి వెలిగించి క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారు సీఎం కప్ గురించి చైతన్యం కల్పించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి ఎక్కువ క్రీడాకారులు పాల్గొనే విధంగా అవగాహన కల్పించామని. మన జిల్లా నుండి, రాష్ట్రస్థాయి నుండి ప్రపంచ స్థాయిలో



రాణించే విధంగా క్రీడాకారులు తయారు కావాలని, ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని క్రీడల్లో మన జిల్లాకు, పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. గ్రామీణ , మండల స్థాయి నుండి యువత పెద్ద ఎత్తున సీఎం కప్ క్రీడలలో పాల్గొని విజయవంతం జిల్లా స్థాయికి చేరుకోవడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం విద్యా వైద్యం తో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడా పాఠశాలలు క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.కవులు కళాకారులతోపాటు క్రీడాకారులకు కూడా సముచిత స్థానం కల్పించడం శుభ పరిణామంగా పేర్కొన్నారు తెలంగాణ స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తయారు కావాలని ఆకాంక్షించారు. జిల్లాస్థాయిలో క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీల్లో పాల్గొనే అవకాశం వస్తుందని మెదక్ జిల్లా పేరును క్రీడలలో ప్రథమ స్థానంలో




నిలపాలని, ఆకాంక్షించారు. మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఓటమి గెలుపుకు నాంది పలుకుతుందని క్రీడాకారులు ఎవరు ఓడిపోయామని నిరుత్సాహపడకుండా క్రీడలలో పాల్గొన్నందుకు ప్రతిభకు పరీక్షగా భావించాలని, క్రీడలు శారీరక మానసిక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని దైనందిక జీవితంలో వ్యాయామంపై శ్రద్ధ వహించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మించే దిశగా కృషి చేయాలన్నారు ప్రతిభావంతమైన క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారుజిల్లా స్థాయి క్రీడా పోటీలకు వాలీబాల్ క్రీడలలో పురుషుల విభాగంలో 25 టీంలు, మహిళల విభాగంలో 14 టీంలు, కబడ్డీ క్రీడలో పురుషుల విభాగంలో 25 టీంలు, మహిళల విభాగంలో 24 టీంలు పోటీల్లో పాల్గొంటున్నారని కలెక్టర్ వివరించారు. క్రీడలలో పాల్గొనే వారందరికీ భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అనంతరం వాలీబాల్ క్రీడను జిల్లా కలెక్టర్, ఎస్పీ ప్రారంభించారుఈ కార్యక్రమంలో పీడీల సంఘం సెక్రెటరీ శ్రీనివాసరావు, పీడీలు శ్రీధర్ రెడ్డి ,మాధవరెడ్డి, రమేష్, రాజేందర్, సంబంధిత వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# యాసంగి పంటల్లో చీడపీడల నివారణ పై అవగాహన

రామాయంపేట మేజర్ న్యూస్: రామయంపేట రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో రైతులకు సాంకేతిక విధానం ద్వారా నేరుగా వ్యవసాయ మరియు అనుబంధ రంగ సాంకేతిక అంశాలపై అవగాహనలో భాగంగా రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం కీటక విభాగం శాస్త్రవేత్త శ్రీమతి మాలతి గారు యాసంగి సీజన్లో వివిధ పంటలలో సోకేటువంటి చీడపీడల నివారణ మరియు సస్యరక్షణ చర్యలతో పాటుగా సమగ్ర సస్యరక్షణ చర్యలను వివరించడం జరిగింది అనంతరం వివిధ రైతులకు సంబంధించి సోకేటటువంటి చీడపీడలు వాటి నివారణ పద్ధతుల గూర్చి అవగాహన కల్పించడం జరిగింది అనంతరం కేంద్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ సమగ్ర చీడపీడల నివారణ కేంద్రం మరియు భారత వ్యవసాయ శాఖ పరిధిలో గల డైరెక్టర్ ఆఫ్ ప్లాంట్ ప్రొటెక్షన్ క్వారెంటైన్ స్టోరేజ్ కార్యాలయం మరియు జాతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఆధ్వర్యంలో జాతీయ చీడపీడల నిఘా వ్యవస్థ మొబైల్ యాప్ రైతులకు మరియు క్షేత్రస్థాయి వ్యవసాయ మరియు శాస్త్రవేత్తలకు మరియు రైతులకు వివిధ పంటల్లో సోకేటువంటి చీడపీడల చిత్రాల సేకరణ వాటిని మొబైల్ యాప్ ద్వారా సేకరించి అధికారులకు పంపించి వాటికి తగినటువంటి సమగ్ర సస్యరక్షణ చర్యలను పొందే విధంగా ఈ యాప్ అందించడం జరిగింది ఈ యాప్ ద్వారా చీడపీడల గుర్తింపు వాటి చీడపీడల నిఘా మరియు సాంకేతిక సలహాలతో పాటు చీడపీడల యజమాన్య పద్ధతులను ఈ యాప్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుంది క్షేత్రస్థాయిలో



ఈ యాప్ ద్వారా రైతులకు చీడపీడలను ముందుగానే గుర్తించడం వాటిని సమర్థవంతంగా అరికట్టడం ఒక ప్రాంతం నుంచి చీడపీడల వ్యాప్తిని అరికట్టడం క్షేత్రస్థాయిలోని అధికారులకు చీడపీడల పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడం ఈ చీడపీడలపై పూర్తి సమాచారం ఉన్నప్పుడు రాష్ట్రస్థాయిలో వీటి నివారణ కోసం సమగ్ర ప్రణాళిక రచించడం వంటివి ఈ యాప్ ద్వారా రైతులకు లబ్ధి చేకూరే అవకాశము ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ మరియు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సాయికృష్ణ ప్రవీణ్ సందీప్ మరియు రైతులు పాల్గొన్నారు.

# చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని తహసిల్దార్‌కు వినతి



మద్దూరు/మేజర్ న్యూస్: చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మద్దూర్ తహసిల్దార్ ఏజి రహీం కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం మాట్లాడుతూ మద్దూర్ దూల్మిట్ట చేర్యాల కొమురవెల్లి మండలాలతో చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచులు ఎంపిటిసిలు ఆయా గ్రామాల పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో సంస్కృతి క్లబ్ ప్రారంభం



పటాన్ చెరు మేజర్ న్యూస్...గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో సంస్కృతి క్లబ్ (స్పిక్ మెకే హెరిటేజ్ క్లబ్ ఆఫ్ గీతం)ను మంగళవారం సంప్రదాయ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమం భారతీయ వారసత్వం, సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటడమే గాక, వివిధ కళాత్మక ప్రదర్శనలు, సంప్రదాయాలు, ఆచారాలకు వేదికగా నిలిచింది.విద్యార్థులను సంఘటిత పరిచి, వారిని సంప్రదాయ కళల వైపు ఆకర్షితులను చేసి, సద్భావంతో మెలిగేలా చేసే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైన్ అండ్ ఫెర్ఫార్మింగ్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్వహించాయి. భారతదేశం యొక్క విభిన్న సాంస్కృతిక వారసత్వం ప్రోత్సహించడానికి విద్యార్థుల సహకారాన్ని వారు అభ్యర్థించారు.కార్యక్రమంలో ప్రతిభావంతులైన విద్యార్థుల ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. బీకాం రెండో ఏడాది విద్యార్థిని యశస్విని తన అద్భుతమైన కూచిపూడి నృత్యంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయగా, బీఏ (సైకాలజీ) విద్యార్థిని ఐశ్వర్య అద్భుతమైన భరతనాట్య ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకుంది.డాక్టర మైథిలి సుశీల్ మరాట్, డాక్టర్ వై.లలిత సింధూరితో సహా పలువురు అధ్యాపకులు, స్టూడెంట్ లైఫ్ ప్రతినిధులు తదితరులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొని, ఈ క్లబ్ విజయవంతంగా నడవాలని అభిలషించారు.

### గీతంలో మూడు రోజుల నృత్య, సంగీతోత్సవాలు

గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని లలిత, ప్రదర్శన కళల (ఫైన్ అండ్ ఫెర్ఫార్మింగ్ ఆర్ట్స్) విభాగం ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు మూడు రోజుల పాటు డ్యాన్స్ అండ్ మ్యూజిక్ ఫెస్టివల్ ను నిర్వహించనున్నారు. ఈ వేడుకలలో గీతంలోని కళాకారులతో పాటు అతిథి కళాకారులు కూడా వివిధ రకాల సంప్రదాయ కళారూపాలను ప్రదర్శించనున్నారు.ప్రారంభ వేడుకలో (బుధవారం) సీహెచ్.శివానీ మంత్రముగ్ధులను చేసే కర్ణాటక గాత్ర ప్రదర్శనతో ప్రారంభిస్తారు. ఆ తరువాత అక్షయ జనార్ధన్ మనోహరమైన భరతనాట్యం ప్రదర్శిస్తారు. డాక్టర్ మైథిలి సుశీల్ మరాట్ చే మనోహరమైన మోహినియాట్టం ప్రదర్శన, డాక్టర్ వై.లలిత సింధూరితో కూచిపూడి నృత్య ప్రదర్శనతో గురువారం ఉత్సవాలు కొనసాగుతాయి. చివరి రోజైన శుక్రవారం డాక్టర్ అన్వేష మహంత మంత్రముగ్ధులను చేసే సత్రియా ప్రదర్శన ఈ వేడుకలకే తలమానికంగా నిలువనుంది. సంప్రదాయ కళారూపాల గొప్పతనాన్ని గౌరవించే ఈ అద్భుతమైన పండుగకు తమతో చేరాలని ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తున్నాం అని లలిత, ప్రదర్శన కళల విభాగం అధ్యాపకుడు ఆనందు మురళి అన్నారు. ఈ కార్యక్రమం ప్రతిభను ప్రదర్శించడమే కాదు, ఔత్సాహిక సమూహాన్ని ఒకచోట చేర్చి, మన సాంస్కృతిక వారతస్వం యొక్క ఔన్నత్యాన్ని ప్రశంసించే అవకాశం కూడా అని వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

## - గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



గజ్వేల్ మేజర్ న్యూస్ మున్సిపల్ పరిధిలోని 6, 7, 12 వ వార్డులలో స్థానిక ఇంద్రమ్మ కమిటీ సభ్యులతో కలిసి సర్వే జరుగుతున్న తీరును పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సర్దార్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాదు చేతలలో చూపించే ప్రభుత్వమని ఎన్నికలలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలలో ఇంద్రమ్మ గృహ నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల రుణాలు ఇవ్వటానికి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించడం జరుగుతుందని గతంలో కేవలం మాటలకే పరిమితమయ్యాయని అరచేతిలో స్వర్గం చూపించడం తప్ప వాళ్లు చేసింది ఏమీ లేదని పేర్కొన్నారు. ఓ పచ్చిపక్ష నాయకుడు మాట్లాడుతూ వాళ్ళ హయాంలో కట్టించిన ఎల్లప్పుడు రంగులు వేసి ఇస్తున్నామని చెప్పటం సిగ్గుపడాలి మీరు కట్టినట్టువంటి ఇళ్లను ఎందుకు పంచడానికి చేతకాలేదని ప్రశ్నిస్తున్నాం అలాగే యువతకు ఉద్యోగాల విషయంలో కూడా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు వాళ్ల నోటిఫికేషన్లుకు ఎగ్జామ్స్ పెడుతున్నారని మాట్లాడడం చూస్తుంటే జాలి వేస్తుంది వాళ్లు గతంలో నోటిఫికేషన్ ఇచ్చి చేతులు దులుపుకోవడం తప్ప చేసింది ఏముందని ఫస్ట్ ఇస్తున్నాం నోటిఫికేషన్లు ఇచ్చి కోర్ట్ లలో కేసులు వేయించడం, పేపర్ లీకేజీలు చేయడం తప్ప ఉద్యోగ నియమాకాలు చేయాలని ధ్యాస వాళ్లకు లేక పాయ్ అదే రేవంత్ రెడ్డి సర్కార్ ఈరోజు చిత్తశుద్ధితో అన్ని పోటీ పరీక్షలు విజయవంతంగా నిర్వహించడం కొన్ని ఉద్యోగ నియామకాలు కూడా చేయడం జరిగిందని ఇంకా చేస్తూనే ఉంటామని ప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దక్కింది. ఇంకనైనా ప్రతిపక్షాలు గాలి మాటలు మాట్లాడటం మానుకోవాలని పని చేసే రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రజల సరైన బుద్ధి చెప్తారని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గంగిషెట్టి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు, గాడేపల్లి శ్రీనివాస్, నేత నాగరాజ్, అజ్గర్, చెప్పాలా శేఖర్, గాజుల శీను, సురేష్, అరుణ్, కృష్ణ, మహంకాళి చంద్రం తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

## :జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో గౌరవ మండల అధ్యక్షులు కొమ్మురవి గారి ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకులరాజు గారి అధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమం వార్డు స్పెషల్ అధికారి కోయాడ సందీప్ కుమార్ గారితో కలసి అర్హుల వివరాలను నమోదు చేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ.పక్కాగా ఇందిరమ్మ ఇళ్ల యాప్ అనర్హులను ఏరివేసేందుకు ముమ్మర సర్వే అర్హులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే CM రేవంత్ రెడ్డి గారి పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ ఇళ్ల మంజూరు చేస్తుంది.గతTRS ప్రభుత్వంలాగా ప్రజలను మోసం చేసేది కాదు మా కాంగ్రెస్ ప్రభుత్వం.మీ ఇండ్ల వద్దకు అధికారులు వచ్చినప్పుడు మీ అధార్,సెల్ నంబర్ నమోదు చేయగానే ఆటోమేటిక్ గా ఆ వివరాలు వస్తాయి.2004-14 వరకు ఇందిరమ్మ ఇల్లు గానీ ఆ తరువాత డబుల్ బెడ్ రూం మంజూరు అయ్యిందా? ఇప్పుడు నివసిస్తున్న ఇళ్లు సొంతమా? కాదా? ఇల్లైతే సిమెంట్ కాంక్రిట్ స్లాబ్ వేశారా? రేకులతో నిర్మించారా? ఇంటి గోడలు మట్టితో కట్టినవా? ఇటుకలతో నిర్మించారా? వంటి వివరాలు నమోదు చేసుకుంటారు ఇంటి ముందు దరాకాస్తు దారుడిని నిలబెట్టి ఒక ఫోటో, ఆ ఇంటి స్థితి గతులు ఆ కుటుంబ స్థితిని తెలుసుకునేందుకు ఇంటి లోపల ఒక ఫొటోతీసి యాప్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది ఇంట్లో పెళ్లి అయినా వారు ఎంతమంది ఉన్నారు? ధరకస్తూ దారుకు గానీ, కుటుంబ సభ్యుల పేరిట గానీ ఇంటి నిర్మాణానికి స్థలం ఉందా? ఉంటె అది డీ-ఫారం పట్టానా? లేక సాదాబైనామాన? అని నిర్ధారించుకొని పొజిషన్ సర్టిఫికెట్ ప్రాపర్టీ ట్యాక్స్, పట్టాదార్ పాస్బుక్,ఎలక్ట్రిసిటీ బిల్లు, వీటిలో ఏది ఉంటె అది అప్లోడ్ చేయనున్నారు ఒక వేల కిరాయి ఇండ్లు అయితే దానికి సంబందించిన వివరాల్తో స్థలం ఫోటో తీసి అప్లోడ్ చేస్తారు. ఈ సర్వే ద్వారా ధరకాస్తుదారుల నుంచి అనర్హులను ఏరివేసి అర్హుల జాబితా రూపొందిస్తారు.కావున ప్రజలందరూ అధికారులకు సహకరించి మీ సంబందీకులకు ఇట్టి విషయాన్ని తెలియపరుచగలరని మనవి.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వుడుతా బాలరాజు రణం శ్రీకాంత్ జంబల వెంకటరెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు కరెడ్ల మాధవరెడ్డి,తోళ్ళ రాజేశ్వరి మహమ్మద్ అహ్మద్,కుస సుజాత కోయినేని నరసయ్య, గ్రామ నాయకులు పొరండ్ల వెంకటేష్ చిగుళ్ల బాలరాజు సుంకరి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల రెవెన్యూ డివిజన్ చైర్మన్ గా వకలాభరణం నర్సయ్య



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల రెవెన్యూ డివిజన్ ఛైర్మెన్ గా దొమ్మాట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వకలాభరణం నర్సయ్య పంతులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మంగళ వారం రోజున చేర్యాల పట్టణంలోని వాసవి గార్డెన్ లో ముస్త్యాల బాలనర్సయ్య గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిఆర్ఎస్, సిపి ఎమ్ , టిడిపిజి ముఖ్య కార్యకర్తల సమావేశంలో నర్సయ్య పంతులు గారి ని చైర్మెన్ గా ఎన్నుకున్నారని వారు తెలిపారు.చేర్యాల డివిజన్ కోసం పార్టీలకి అతీతంగా అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు రెవెన్యూ డివిజన్ కోసం ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి కొట్లాడలసిన అవసరం ఉందని చేర్యాల అంటే రెండు లక్షల జనాభా కలిగిన ప్రాంతం అని ప్రభుత్వం గుర్తించడానికి అర్హత ప్రాంతం అని చేర్యాల రెవెన్యూ డివిజన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత 8 సంవత్సరాలుగా చేర్యాల ప్రాంత ప్రజలు జెఎసి గా ఏర్పడి అంచలంచలుగా అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని చేర్యాల ప్రాంత ప్రజల బలమైన కోరిక అని దీనిని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులు గా ఉన్న రాజకీయ నేతలు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం లో జనగామ కు వచ్చిన సందర్భం గా రెవెన్యూ డివిజన్ ఇస్తామని ప్రకటించారు గత ఎంపీ ప్రస్తుత మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు గతం లో లెటర్ రాసిన విషయాన్ని గుర్తు చేశారు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చేర్యాల ఎన్నికల్లో ఇచ్చిన హామీ ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశం లో సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాజీ ఎంపీపీ లు మేడిశెట్టి శ్రీధర్ కర్ణాకర్ లు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశం పుర్మా వెంకట్ రెడ్డి కొమురవెల్లి మండల దేవస్థాన చైర్మన్ మ్యాక సంతోష్ సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెట్టిపల్లి సత్తిరెడ్డి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో ఆలేటి యాదగిరి బండకింది అరుణ్ కుమార్ బద్దిపడిగా కృష్ణారెడ్డి దాసరి ప్రశాంత్ రాంసాగర్ మాజీ సర్పంచ్ తాడురి రవీందర్ టీడీపీ అధ్యక్షులు మిట్టపల్లి నారాయణ రెడ్డి బిఆర్ఎస్ మండల టౌన్ అధ్యక్షులు మంద యాదగిరి మ-ుస్త్యాల నాగేశ్వర్ రావు జల్లి మల్లేశం మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది మల్లేశం , సీపీఎం మండల కార్యదర్శులు ఎండి షఫోద్దీన్,పోతిరెడ్డి రాజు బిఆర్ఎస్ నాయకులు మంచాల కొండయ్య బొంగోని తిరుపతి కొలిపాక భాస్కర్ అవుశర్ల వెంకట్ మంద సుమన్ సీపీఎం నాయకులు మంచాల నారాయణ తాడురు భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. .

# అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు

## అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్: నాగ చర్ల రైతుల అరెస్టును నిరసిస్తూ బిఆర్ఎస్ మద్దూర్,దూల్మిట్ట మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరిల ఆధ్వర్యంలో మద్దూరు దూల్మిట్ట మండల కేంద్రాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు మంగళవారం బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రాలు అందజేశారు. జనగామ ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు లగచర్ల రైతులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లగచర్ల ప్రజల పంట భూమిని అన్యాయంగా గుంజుకుంటూ దాన్ని అడ్డుకున్న రైతుల పై అక్రమ కేసులు పెట్టడం అమానుషమైన చర్య అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి పేద రైతులపై పెట్టిన కేసులను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం, మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్, మాజీ సర్పంచులు వంగ భాస్కర్ రెడ్డి, చొప్పరి వరలక్ష్మి సాగర్, జీడి కంటి సుదర్శన్, ఊట్ల రవీందర్ రెడ్డి, జాటోతు రేణుక ఖల్ రామ్, బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, అందే భూపతి, మాజీ ఎంపిటిసి బూరుగు నరసింహులు, కాసర్ల కనకరాజు, చెట్కూరి తిరుపతి, బోయిని మనోహర్, రాచకొండ సాయిలు, మేక గోపాల్, మంద సుమన్, తుమ్మలపల్లి సాయిలు, గవ్వల గణేష్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బియ్య రమేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ఘనంగా జాతీయ ఫించన్ దారుల దినోత్సవం

# పాల్గొన్న జిల్లా అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి



సిద్ధిపేట:మేజర్ న్యూస్: జాతీయ పింఛను దారుల దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక సిద్దిపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సిద్ధిపేట,చిన్న కోడూరు, నంగునూరు, కొండపాక మండల యూనిట్ల సంయుక్త ఆధ్వర్యంలో అఖిల భారత పింఛను దారుల దినోత్సవం జి.మహంకాళి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా పెన్షన్ ల సాధనకు కృషి చేసిన డి.యస్.నకారా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సమావేశానికి విశిష్ట అతిధిగా హాజరైన జిల్లా అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి మాట్లాడుతూ డి.యస్.నకార కృషి వల్లనే ఈ రోజు పింఛనుదారులు ఆనందంగా ఉన్నారన్నారు.వృద్ధ పెన్షనర్లకు సంఘం చేస్తున్న సేవలను,సంఘం జిల్లా శాఖ,మండల యూనిట్లు చేస్తున్న కృషిని,సామాజిక కార్యక్రమాలను తమ డిమాండ్లను సవివరంగా వివరించారు.ఎల్లవేళలా పెన్షనర్లకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలందిస్తామన్నారు.అతిథిగా హాజరైన ఎస్ బి ఐ మోహినీ పురా బ్రాంచి చీఫ్ మేనేజర్ శాస్త్రి మాట్లాడుతూ పెన్షనర్లకు ఎల్లవేళలా అన్ని విధాల బ్యాంకు సేవలందిస్తామన్నారు. డి.టి.వో.ఎఫ్ ఏ సి చంద్రునాయక్ యస్. టి.వో.నర్సింలు మాట్లాడుతూ తమ ట్రెజరీ శాఖ పక్షాన అన్ని విధాల సహాయ సహకారాలందిస్తామన్నారు.తదుపరి విశేష సేవలందించిన పన్నెండు మంది సీనియర్ పెన్షనర్లను శాలువా,మెమొంటోలతో సంఘం పక్షాన సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్.రాజిరెడ్డి,ఏ.రాములు,ఎ.భూంరెడ్డి,వి.గాల్ రెడ్డి,జె.సత్యం,తదితరులు పాల్గొన్నారు.